


మాట్లాడుతున్న సత్యనారాయణగుప్తా

## రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

**సైఫాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** అగ్రవర్ణ పేదలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఓసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, అధ్యక్షుడు డా. కాచం సత్యనారాయణగుప్తా డిమాండ్ చేశారు. సంఘం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో 'ఓసిల హక్కులు–బాధ్యతలపై జరిగిన చర్చాగోష్ఠి కార్యక్రమంలో వారు ప్రసంగించారు. తమ సంఘం ఎన్నో పోరాటాలు చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను సాధించిందని, రిజర్వేషన్‌లు సాధించడంలో తెలంగాణ రాష్ట్ర ముందుంటే అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండేళ్ళు అలస్యం చేసిందని ఆరోపించారు. అసలు రిజర్వేషన్‌లు రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ పది సంవత్సరాలకే ఏర్పాటు చేశారని, కాని పాలకులు స్వార్థం కోసం రిజర్వేషన్‌ల కాలపరిమితిని పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. బిసిల రాష్ట్ర వ్యాప్త బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికాయని, కాని అడ్డుకున్నది ఏ పార్టీ అని వారు ప్రశ్నించారు. ముందుకు చూపులేకుండా ప్రభుత్వం రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచి బిసిలను మోసం చేసిందని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డిని రెడ్డి సామాజిక వర్గం గత ఎన్నికల్లో అన్ని విధాలకుగా మద్దతు ఇచ్చి గెలిపించిందని, అధికారంలో వచ్చిన తరువాత రెడ్లను దోషులుగా చిత్రకిరిస్తున్నారని, ఆయనకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు.

## 24న బిసిల మహాధర్నాను విజయవంతం చేయాలి



అభివాదంచేస్తున్న చిరంజీవులు, బాలరాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ఛలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి పిలుపునిచ్చింది. ఆదివారం చిక్కడపల్లిలో జరిగిన విలేకర్ల సమావేశంలో బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డు ఐఎఎస్ అధికారి చిరంజీవులు, సాధన సమితి కన్వీనర్ బాలగౌని బాలరాజ్ గౌడ్, డాక్టర్ విశారదన్ మహారాజ్, అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టె విజయ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్లు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల పట్ల బిజెపీ కాంగ్రెస్ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. శీతకాలం పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడంతోపాటు 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్‌చేశారు. మహాధర్నాలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి స్కూల్ డ్రెస్‌లో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** అబిడ్స్, చిరాగ్‌అలీ లైన్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 1975లో పట్టభద్రులైన పూర్వ విద్యార్థుల సమావేశం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం గోల్డెన్ జూబ్లీ రీయూనియన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనంలో నగరంలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి, యుకె, యుఎస్ఎ, కెనడా, యూరప్ వంటి దేశాల నుండి వచ్చిన నలభై మంది పూర్వ విద్యార్థులు మళ్లీ కలుసుకుని, పాత పాఠశాల రోజుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తమ పాత యూనిఫామ్‌లను ధరించి, వారు తమ పాత తరగతి గదిలో కూర్చొని, ఆనాడు తాము చదువుకున్న తమ స్థానాల్లో కూర్చుని, పాఠశాల కాంటీన్లో లభించే ప్రియమైన అల్పాహారాలను ఆస్వాదించారు. వారికి 50 సంవత్సరాల క్రితం బోధించిన గురువులు మేరీ జోసఫిన్, ఎస్.నర్సిహులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆ వేడుకలో స్నేహపూర్వకమైన సంభాషణలు, జ్ఞాపకాల పునరావృతం చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో అందరూ కలిసి మొక్క నాటారు. అపూర్వకంగా కలుసుకున్న ఈ పూర్వ విద్యార్థులు ఐదు దశాబ్దాల క్రితం ఆటపాటలను నెమరువేసుకుంటూ సందడిగా గడిపారు.

## తాగునీటి ఎద్దడికి చర్యలు : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**కంటోన్మెంట్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 3వ వార్డు మడ్‌పోర్ట్‌లో పాడైన బోర్‌వెల్‌ను మరమ్మత్తు చేపట్టి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బస్తీ నాయకులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందిస్తూ మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా దీపావళి సంబరాలు

**కంటోన్మెంట్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి లోని దక్కన్ క్లబ్‌లో శనివారం రాత్రి దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విజేతలకు కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దక్కన్ క్లబ్ అధ్యక్షులు ఆర్.ఏ.స్వరూప్, ఉపాధ్యక్షులు పి. విక్రమ్, కార్యదర్శి పి.వసంత్ కుమార్, కోశాధికారి బి.వెంకటేశ్, సభ్యులు పిట్ల నాగేశ్, చింతపండు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




దక్కన్ క్లబ్ సభ్యులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

# క్రాకర్స్ వ్యాపారులపై కాంగ్రెస్ నేతల జులుం

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీలో అధికార పార్టీకి చెందిన నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. స్థానికంగా నిర్మాణాలు చేపడితే గద్దల్ల వాలిపోతూ వారిని భయభ్రాంతులకు గురిచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా దీపావళి సందర్భంగా కొందరు నిరుద్యోగ యువకులు ఏర్పాటు చేసుకుంటున్న క్రాకర్ షాపులపై జులుం చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. కెపిహెచ్‌బి కాలనీలో రెండు మూడు రోజుల కొరకు వ్యాపారం చేసుకునే వారిని సైతం వదలడం లేదు. అధికార పార్టీకి చెందిన స్థానిక నేతలకు అడిగినంత ఇవ్వకపోతే క్రాకర్స్ స్టాళ్లను పెట్టుకోనివ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అడిగినంత దోచుకుంటున్నారు. కెపిహెచ్‌బిలోని రమ్యాగ్రౌండ్ వద్దగల ఓపెన్ ల్యాండ్ లో గత కొన్ని సంవత్సరాలుగా దీపావళి సందర్భంగా యువకులు క్రాకర్స్ స్టాల్స్ పెట్టుకుని వాటిని విక్రయిస్తూ కొంత మొత్తంలో సంపాదించుకునేవారు. గతంలో స్థానిక నాయకుల బెడదలేని కారణంగా ఎవరికి డబ్బులు ముట్ట చెప్పకపోయేవారు. అయితే ఈ సారి కొంతమంది నాయకులు నెలరోజుల ముందే రమ్య గ్రౌండ్ వద్ద ఉన్న ఖాళీ స్థలంపై కన్నేసి ముందుగానే జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ అథారిటీకి క్రీడలకోసం మూడు రోజుల పాటు అనుమతి తీసుకున్నారు. ఇక్కడి స్థలాన్ని జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ అథారిటీ కొంతమంది నాయకుల ఒత్తిడి మేరకు క్రీడలకోసం అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. రమ్య గ్రౌండ్స్ వద్ద ఉన్న సుమారు 5 ఎకరాలకుపైగా ఉన్న స్థలంలో కనీసం 20 క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేసి ఒక్కో స్టాల్ నుంచి 50వేల చొప్పన 12లక్షలు వసూలు చేయాలని సదరు అధికార పార్టీ నాయకుడు పక్కా ప్లాన్ వేసినట్లు తెలిసింది. విషయాన్ని తెలుసుకున్న అధికార పార్టీకి చెందిన మరో నాయకుడు ఈ విషయాన్ని హౌసింగ్ బోర్డుకు డివిజన్ అధికారులతో పాటుగా మున్సిపల్ అధికారులకు తెలియజేస్తూ వారిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హౌసింగ్ బోర్డు అధికారులు రమ్యాగ్రౌండ్ స్థలం హౌసింగ్ బోర్డు పరిధిలో నిదని, జీహెచ్‌ఎంసీ క్రీడలకు ఎలా అనుమతిస్తుందని పేర్కొంటూ సంబంధిత విభాగానికి లేఖద్వారా అబ్జెక్షన్ చెప్పిన అధికారులు వెంటనే ఇచ్చిన అనుమతులు రద్దు చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ విభాగానికి సూచనలు జారీ చేశారు. దీంతో అధికారులు కెపిహెచ్‌బి కాలనీలోని 4 ప్రదేశాలను గుర్తించి ఒక్కో స్టాలుకు సుమారు 266.66 గజాల స్థలంలో స్థలం కేటాయిస్తూ దాని కనీన వేలం ధర 3లక్షలుగా నిర్ణయించి వేలం ప్రక్రియను నిర్వహించారు. కాగా రమ్యాగ్రౌండ్లోని స్థలాన్ని 3.30 లక్షలకు ఓ వ్యాపారి కోట్ చేసి దక్కించుకోగా హౌసింగ్ బోర్డుకు డబ్బులు చెల్లించి స్టాల్ ఏర్పాటు పనులను చేసుకుంటున్న సమయంలో అధికార పార్టీ నాయకుడు తాను క్రీడలకోసం జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ విభాగం నుంచి అనుమతి పొందానని, ఎట్టి పరిస్థితుల్లోను స్టాల్ పెట్ట డానికి తాను ఒప్పుకోమని నానా రభస చేస్తూ క్రాకర్స్ ఏర్పాటు పనులను అడ్డుకున్నాడు. క్రాకర్ స్టాల్ పెట్టుకోవడానికి రూ. 10 లక్షలకు పైగా పెట్టుబడిపెట్టానని వ్యాపారి వేడుకున్నా వదలకుండా స్టాల్ పనులకు అడ్డుపడటంతో రూ. 1,50,000 ముట్ట చెప్పాడు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామంటూ ఓపక్క అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తుంటే మరోవైపు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అమాయకుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సదరు అధికార పార్టీ నాయకుని పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

హైడ్రాలో "ఆట" విడుపు

## క్రికెట్‌తో సేదదీరిన సిబ్బంది

### బ్యాటింగ్‌తో అదరగొట్టిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించడానికి నిత్యం శ్రమించే హైడ్రా క్రికెట్ ఆటతో శనివారం సేదదీరింది. వర్షాకాలం వరద కష్టాలు తీర్చడంలో తలమునకలైన హైడ్రా క్రికెట్ ఆడి సందడిగా గడిపింది. ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు, నాలాలు, రహదారులతో పాటు ప్రజావసరాల ఉద్దేశించిన స్థలాలను కాపాడడంలో క్షణం తీరిక లేకుండా వున్న హైడ్రా సిబ్బంది క్రికెట్ ఆటలో బ్యాటుతో సిక్సర్ల వర్షం కురిపించారు. బౌలింగ్లో పిడుగులాంటి బాల్స్ వేసి వికెట్లు పడగొట్టారు. హైడ్రాలో అసెట్స్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాలు రెండు జట్లుగా రంగంలో దిగి నువ్వా నేనా అనేట్టు క్రికెట్లో పోటీ పడ్డాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్, అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, అదనపు కమిషనర్ అడ్మిన్ ఆర్. సుదర్శన్ గారు ఈ జట్లకు నాయకత్వం వహించారు. వీరి నేతృత్వంలోని క్రికెట్ జట్లు నువ్వ నేనా అనేట్టు పోటీ పడ్డాయి. అదనపు కమిషనర్ సుదర్శన్ బౌలింగ్ చేయాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్యచక్కటి సమన్వయంతో బ్యాటింగ్ చేసి పరుగుల వర్షం కురిపించారు. మరో అదనపు కమిషనర్ అశోక్ కుమార్ అంపైరింగ్ చేసారు. ఫతుల్లాగూడాలోని హైడ్రా క్రీడమైదానంలో ఫ్లడ్ లైట్ల కాంతిలో హైడ్రా క్రికెట్ ఆట సందడిగా సాగింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

### సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి తీరుతుంది బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావునగర్, బూత్‌నెం: 122 ఇన్చార్జిగా, వినయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి బిజెపి కమలం పువ్వుకు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇప్పటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీ లతో మోసంచేసిందని, దేశ ప్రగతిని ముందుకు తీసుకెళుతున్న ప్రధాని మోడీ బిజెపి పార్టీ కే ఓటు వేస్తామని వస్తున్న ప్రతిస్పందనతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించి బిజెపిని భారీ మెజారిటీతో గెలిపిస్తా మని వినయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో బూత్ అధ్యక్షుడు హరిబాబు, బిజెపి గాంధీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నేతలు నీరజ్ జ్ఞానేశ్వర్, రాజ్ కుమార్ ,ప్రశాంత్, శేశి, బూత్ కార్డినేటర్లు జగదీష్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

### బిఆర్ఎస్ నేత మహేందర్‌కుమార్

**గోషామహల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ ఉద్యనేత, బిఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోఠిలోని పార్టీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ జనాబా కనుగుణంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానికసంస్థలలో మాత్రమేకాదు, చట్టసభల్లోనూ రిజ ర్వేషన్లు వచ్చేవరకు పోరాటం ఆగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనా లోచిత నిర్ణయంవల్లే బిసి రిజర్వేషన్లు అమల్లోకి రాలేదని అగ్రహం వ్యక్తం చేశారు.

## వ్యాపారంగా మారిన న్యాయవిద్య

### -విక్టిమ్స్‌రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ కన్వీనర్ నాగరాజాగిరిప్రసాద్‌శర్మ

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణలో న్యాయ విద్య క్రమంగా వాణిజ్యీకరణ చెందడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ కన్వీనర్ కళ్లె నాగరాజా గిరిప్రసాద్ శర్మ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా లాభాపేక్షకు ప్రాధాన్యతనిచ్చే ప్రైవేట్ న్యాయ కళాశాలల సంఖ్య పెరగడం, ఇది విద్యా ప్రమాణాల నాణ్యతను ప్రభావితం చేస్తుందన్నారు. ఇటీవలి నివేదికల ప్రకా రం, కొన్ని న్యాయ కళాశాలలు ప్రవేశాలకు విద్యార్థుల నుండి అధిక మొత్తం లో డొనేషన్‌లు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు వెలువడ్డాయి. మేనేజ్ మెంట్ కోటా, సీటు ఖరారు ఫీజు పేరుతో డొనేషన్‌లను వసూలు చేస్తున్నారని, ఇది అర్హులైన విద్యార్థులకు ఆందోళన కలిగిస్తోందని, విద్యారంగంలో ఇలాంటి అక్రమాలు వెలుగులోకి రావడం ఇదే మొదటిసారి కాదన్నారు. విద్యార్థు లకు న్యాయం నేర్పించాల్సిన వ్యవస్థే అన్యాయంగా మారిపోయిం దని, సీట్ల కేటాయింపు ప్రక్రియ గందరగోళంగా, దోపిడీకి గురవుతోందని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ విజయం తథ్యం : విష్ణువర్థన్‌రెడ్డి

**నార్సింగి, అక్టోబరు 20 ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం తథ్యమని నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీతకు ఓట్లు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, అణువణువునా ప్రజా వ్యతిరేఖ విధానాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పట్ల కోపంగా ఉన్నారని, ఏ ఇంటికి వెళ్లినా కారు గుర్తుకే ఓట్లు వేస్తామని ప్రజలందరూ భరోసా ఇస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగింది? రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఏలా సాగుతుంది? వంటి అంశాలను రాజధానిలోని విద్యావంతులైన ఓటర్లు అంతా చర్చించుకుంటున్నారని, కాంగ్రెస్‌ను ఓడిస్తేనే సరైన పాలన చేసేందుకు దిగి వస్తుందని భావిస్తున్నారన్నారు. ఈ ఉప ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో పెను మార్పులు రావడం తథ్యమని విష్ణువర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తార్‌పాషా, గణేషన తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో సిస్టాపాఠశాల ప్రారంభం... హాజరైన హీరో,హీరోయిన్‌లు

**నార్సింగి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని గోల్డెన్ టెంపుల్ సమీపంలో "సిస్టా ఇంటర్నేషనల్ ఫ్రీ స్కూల్"ను ఆదివారం తెలుగు సినీ హీరో శివాజీ, హాస్య నటులు బ్రహ్మానందం, ఆలీ, రఘుబాబు, ప్రవీణ్, జైల్ సూపరింటెండెంట్ దామర్ల కాళిదాసు, హీరోయిన్‌లు ఎస్తర్, దివిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ ఉత్తమ బావి భారత పౌరుల ఉత్పత్తి కేంద్రాలు విద్యాలయాలని, ఇలాంటి విద్యాలయంను ప్రారంబించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచస్థాయి పోటీ విద్యలను ఎల్‌కేజీ నుంచి నేర్పిచేందుకు ఈ సిస్టా పాఠశాలను ఏర్పాటు చేసిన యాజమాన్యంను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఆలీ మాట్లాడుతూ ఈ పాఠశాలను చూస్తుంటే మళ్లీ లాగు చొక్కా వేసుకొని వెళ్లాలని అనిపిస్తుందన్నారు. చదువంటే నాకు ఎంతో గౌరవం అని, అందుకే ఆరు భాషలు మాట్లాడడం నేర్చుకున్నానని వివరించారు. హీరో శివాజీ మాట్లాడుతూ చదువు మనలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని, నా బిడ్డలకు మీరు ఎంత చదివితే అంత చదవిస్తానని మాటిచ్చానని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ చైర్మన్ లోహిత్, బెజవాడ బేబక్క, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆనందలహరి వెబ్ సీరిష్ ఫేం హీరో అభిషేక్, దర్శకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ లైఫ్ రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### వైద్యుల నిర్లక్ష్యంవల్లే మృతి చెందాడంటూ కుటుంబ సభ్యులు ఆందోళన

**బేగంపేట అక్టోబరు 19, ప్రభాతవార్త :** బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ లోని గుడ్‌లైఫ్ రీహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులు వైద్యులు నిర్లక్ష్యంతోనే మృతి చెందాడంటూ ఆరోపిస్తూ మృతుని బంధువులు ఆస్పత్రి అద్దాలు ధ్వంసం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా ఉన్నాయి. అత్తాపూర్‌కు చెందిన మహ్మద్ యూనిస్(48) డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో బ్రెయిన్ ట్యూమర్‌కు సర్జరీ చేయించుకున్నాడు. డాక్టర్ లలిత చికిత్స అందించారు. 17వ తేదీన 9గంటలకు శస్త్ర చికిత్స తర్వాత చికిత్స కోసం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లెని గుడ్‌లైఫ్ రీహాబిలిటేషన్ సెంటర్‌లో చేరాడు. 18వ తేదీ రాత్రి ఒంటి గంటకు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మహమ్మద్ యూనస్ మృతి చెందాడంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆస్పత్రి లో అద్దాలు ధ్వంసం చేసారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెల్సుకున్న రాత్రి విధులలో ఉన్న పోలీసు అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.

## బాచుపల్లి తహసీల్దార్‌గా వాణిరెడ్డి

**నిజాంపేట్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** ఉప్పల్లో తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్న టి.వాణిరెడ్డి బదిలీపై ఆదివారం బాచుపల్లి తాసిల్దార్‌గా వచ్చారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేస్తున్న పూల్సింగ్ బదిలీపై వెళ్లారు. కుత్బుల్లాపూర్ తాసిల్దార్ సుజాత కీసరకు బదిలీకాగా ఆమె స్థానంలో కీసర తాసిల్దార్ పనిచేస్తున్న అశోక్‌ను నియమించారు. అలాగే గండిమైసమ్మ దుండిగల్ మండల తాసిల్దార్ ఎస్.ఏ. మతిన్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి బదిలీపై వచ్చారు.

## నోటి చర్మంతో మూత్ర నాళం పునర్ నిర్మాణం..

### నేపాల్ యువకుడి ప్రాణాలు నిలిపిన ఏఐఎన్‌యూ వైద్యులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** నోటి చర్మంతో మూత్ర నాళం పునర్నిర్మాణం చేసి, ఏఐఎన్‌యూ వైద్యులు ఒక నేపాల్ యువకుడి ప్రాణాలు నిలిపారు. సంక్లిష్టమైన యూరాలజీ శస్త్ర చికిత్సలు చేయటంలో పేరెన్నికగన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు 38 ఏళ్ల నేపాలీ యువకుడి పాడైపోయిన మూత్రనాళాన్ని అతడి నోటి చర్మంతో పునర్ని ర్మించి, విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారు. తీవ్రమైన యూరా లజీ సమస్యలున్న యువతకు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేజివ్, పున ర్నిర్మాణ శస్త్ర చికిత్సలు చేయటంలో ఏఐఎన్‌యూ నిబద్ధత ఈ శస్త్ర చికిత్సతో మరోసారి ఋజువైంది. దీనికి సంబంధించిన వివరాలను ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్, రోబో టిక్ సర్జన్ డాక్టర్ సి.మల్లికార్జున వివరించారు. నేపాల్‌కు చెందిన ఒక రోగికి చిన్నతనంలోనే కిడ్నీ సమస్య ఉండటంతో, ఒకే కిడ్నీతో ఉండే వాడు. ఇటీవల ఆ కిడ్నీలో కూడా రాళ్లు ఏర్పడటంతో నేపాల్‌లో లేజర్ ద్వారా రాళ్లపగలగొట్టి, చికిత్స చేయటంతో మూత్రనాళం దెబ్బతిన్నది. దీనితో చికిత్సకోసం ఇక్కడకు పంపటంతో ఆయన్ను పరీక్షించి, నోటి చర్మంతో మూత్రనాళ పునర్నిర్మాణం చేయటం జరిగిందని తెలిపారు.




**IN THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYD BENCH-I AT: HYDERABAD IN C.P No. 21/241/HDB/2025**

Ms. Sunita Joginpally ...Petitioners

Vs.

M/s. Arka Hotels Private Limited & Others ...Respondents

To,

**1. Mr. Dr. B. V. Rammohan Rao,** H/o. Ms. Joginpally Deepika, A/a 59 years, R/o. 6-3-248/3, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana-500034. ...Respondent No.5

**2. Mrs. Ch. Vijaya Lakshmi,** W/o. Ch. Krishna Rao, A/a. Not Known, Occ: Housewife, R/o. 4-3/38, Sriram Colony, Pupalaguda, Manikonda, Hyderabad, Telangana-500008. ...Respondent No.6

**3. M/s. Jaybee Hotels and Theatres Private Limited,** Represented by its Authorised Signatory, 6-3-248/1/1/A, Road No. 1, Banjara Hills, Hyderabad, Telangana-500034. ...Respondent No.7

**4. Mrs. Joginpally Gayatri,** W/o. Mr. Joginpally Vamshider Rao, A/a 43 years, R/o. 6-3-248/3, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana-500034. ...Respondent No. 9

**5. CS Manjeet Bucha,** Company Secretary in Practice, Flat No.-204, Shakti Sai Complex, Chapel Road, Abids, Telangana, Hyderabad-500045. ...Respondent No.10

**6. CS Lakshmi Adduri,** Company Secretary in Practice, Flat No. 202, Venkata Sai Residency, Road No. 4, Srl colony, Kothapet, Telangana, Ranga Reddy, Hyderabad,500035. ...Respondent No.11

**7. CS Kalyan Batchu,** Company Secretary in Practice, H.No.3-6-290/12/1, Old MLA Quarters Road, Hyderguda, Hyderabad, Telangana-500029. ...Respondent No. 12

**8. CS Geeta Ramesh Serwani,** Company Secretary in Practice, 401, 10-3-171, Sri Ranga, Apts, Opp Keys High School, St Johns Road, Telangana, Hyderabad-500025. ...Respondent No.14

**9. CA K. Venkateshwara Rao,** Chartered Accountant, K. Venkateshwara Rao & Associates, D.No. 3-5-907/2, Flat No.402, Mahavir Lok, Himayathnagar Main Road, Hyderabad, Telangana-500029. ...Respondent No.15

**10. Mrs. Mounika Toshniwal** Chartered Accountant, PPKG & Co. Chartered Accountants, 5-8352, 701, 7th Floor, Raghav Ratna Towers, Chirag Ali Lane, Abids, Hyderabad, Telangana-500001. ...Respondent No.16

**11. Narsimha Rao & Associates,** Chartered Accountants, Represented by its Partner, J. Narasimha Rao, AKSHARA, 6-3-609/89, Anandnagar, Khairatabad, Hyderabad, Telangana-500004. ...Respondent No.17

**12. Sri. Boga Raju,** S/o. Boga Sailu, A/a. 45 Years, Occ: Accounts Officer in JB Groups, R/o. H.No.13-6-460/33, Shiva Bagh, Gudimalkapur, Hyderabad, Telangana- 500028. ...Respondent No.18

**13. Sri Rakas Arjun kumar,** S/o. R. Laxmi Narasimha, A/a. 49 Years, Occ: Accountant in J.B Groups, R/o. H.No. 1-1-2-A/5/46, Budwel, Rajender Nagar, Rangareddy, Telangana-500030. ...Respondent No. 19

**14. Sri. T. K. Kiran Kumar,** S/o. T. Kalidas, A/a. 48 Years, Occ: Tax Consultant, R/o. Flat No. C-380, Vaidehi Nivas, Achuthya Reddy Marg, Vidya Nagar, Hyderabad, Telangana-500044. ...Respondent No.20

**15. Sri. Digvijya Singh,** S/o. Datar Singh, A/a. 48 Years, Occ: Digital Signature Services, R/o. H. No. 48-374, Ganesh Nagar, Quthbullapur, Hyderabad, Telangana- 500055. ...Respondent No.22

**16. Registrar of Companies,** Hyderabad, 2nd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-500068. ...Respondent No.28

**17. Regional Director,** South East Region, Ministry of Corporate Affairs, 3rd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram village Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-500 068. ...Respondent No.29

**18. M/s. Sri Sai Sadguru Hotels,** Represented by its Managing Partner Mr. K. Vijay Kumar, Having its Office at 6-3-248/1/1/A & B/1 to B9/102, 1 st and 3 rd Floors, Bhaskar Plaza, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana-500034. ...Respondent No.36

**NOTICE**

All and above concerned persons/ organizations/entities are hereby informed that my client, Ms. Sunita Joginpally, D/o. Prasad Rao Jalagam, R/o. Valley View Lane, Banjara Hills Road No. 12, Hyderabad, Telangana-500034, being Shareholder of M/s. Arka Hotels Pvt Ltd, has filed Company Petition before the Hon'ble NCLT, Hyderabad, Bench-I, Vide C.P. No. 21/241/ HDB/2025, for Oppression and Mis-Management, Re-Opening of Accounts with respect to fraudulent appointment of Director and other violations of Companies Act. In the above Company Petition, the above addressees have been arraigned as Respondents as stated above. The Hon'ble Tribunal has directed service of notice through Paper Publication on dt. 11.09.2025 and has posted the said matter to **dt. 30.10.2025.** The above Respondents are hereby given Notice to appear before the above-mentioned Hon'ble Tribunal on **dt. 30.10.2025 at 10.30 am** failing which the matter would be decided according to law.

**M/s. ASAD HUSSAIN ADVOCATE AND ASSOCIATES**
**Office:** 6-2-966/1, Flat No. 101 & 102, First Floor, Salma Arcade, Hill Colony, Khairtabad, Hyderabad
**E-mail:** asadhussainandassociates@outlook.com

**IN THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYD BENCH-I AT: HYDERABAD IN C.P No. 15/241/HDB/2025**

Ms. Sunita Joginpally ...Petitioners

Vs.

M/s. Venkataramana Tours & Travels Pvt Ltd & Others ...Respondents

To,

**1. M/s. Arka Hotels Pvt Ltd,** (CIN No: U55101TG1987PTC007327) Represented by its Authorised Signatory, 6/3/248/1/1/A, Road No.1, Banjarahills, Hyderabad, Telangana – 500034 ...Respondent No.6

**2. Ms. Joginpally Gitika,** D/o. Mr. Joginpally Vamshider Rao, A/a. 22 Years, Occ: Not Known, R/o. B4 Brigade 7, Banjara Hills Road No.7, Banjara Hills, Hyderabad, Telangana – 500034. ...Respondent No.12

**3. Mr. Joginpally Atul,** S/o. Mr. Joginpally Vamshider Rao, A/a. 18 Years, Occ: Not Known, R/o. B4 Brigade 7, Banjara Hills Road No.7, Banjara Hills, Hyderabad, Telangana – 500034. ...Respondent No.13

**4. CS Kalyan Batchu,** Company Secretary in Practice, H.No.3-6-290/12/1, Old MLA Quarters Road, Hyderguda, Hyderabad, Telangana – 500029. ...Respondent No.15

**5. CS Mohammed Irfan,** Company Secretary in Practice, H.No. 16-2-741/D/55, TV Tower, Beside Sham Hotel, Malakpet, Hyderabad, Telangana-500036. ...Respondent No. 16

**6. CA K. Venkateshwara Rao,** Chartered Accountant, K. Venkateshwara Rao & Associates, D. No. 3-5-907/2, Flat No.402, Mahavir Lok, Himayathnagar Main Road, Hyderabad, Telangana – 500029. ...Respondent No. 17

**7. Narsimha Rao & Associates,** Chartered Accountants, Represented by its Partner, J. Narasimha Rao, AKSHARA, 6-3-609/89, Anandnagar, Khairatabad, Hyderabad, Telangana – 500004. ...Respondent No. 18

**8. Sri. Boga Raju,** S/o. Boga Sailu, A/a. 45 Years, Occ: Accounts Officer in JB Groups, R/o. H. No. 13-6-460/33, Shiva Bagh, Gudimalkapur, Hyderabad, Telangana – 500028. ...Respondent No. 19

**9. Sri Rakas Arjun kumar,** S/o. R. Laxmi Narasimha, A/a. 49 Years, Occ: Accountant in J.B Groups, R/o. H. No. 1-1-2-A/5/46, Budwel, Rajender Nagar, Rangareddy, Telangana – 500030. ...Respondent No. 20

**10. Sri. T. K. Kiran Kumar,** S/o. T. Kalidas, A/a. 48 Years, Occ: Tax Consultant, R/o. Flat No. C-380, Vaidehi Nivas, Achuthya Reddy Marg, Vidya Nagar, Hyderabad, Telangana – 500044. ...Respondent No. 21

**11. Sri. Digvijya Singh,** S/o. Datar Singh, A/a. 48 Years, Occ: Digital Signature Services, R/o. H. No. 48-374, Ganesh Nagar, Quthbullapur, Hyderabad, Telangana – 500055. ...Respondent No. 23

**12. Registrar of Companies,** Hyderabad, 2 nd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-500 068. ...Respondent No. 29

**13. Regional Director,** South East Region, Ministry of Corporate Affairs, 3rd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram village Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana-500 068. ...Respondent No. 30

**NOTICE**

All and above concerned persons/ organizations/entities are hereby informed that my client, Ms. Sunita Joginpally, R/o. Valley View Lane, Banjara Hills, Road No.12, Hyderabad, being Shareholder of M/s. Venkataramana Tours & Travels Pvt Ltd, have filed Company Petition before the Hon'ble NCLT, Hyderabad, Bench-I, Vide C.P No. 15/241/HDB/2025, for Oppression and Mis-Management and violation of Companies Act. In the above Company Petition, the above addressees have been arraigned as Respective Respondents as stated above. The Hon'ble Tribunal has directed service of notice through Paper Publication on Dt. 11.09.2025 and has posted the said matter to **Dt. 30.10.2025.** The above Respondents are hereby given Notice to appear before the above-mentioned Hon'ble Tribunal on **Dt. 30.10.2025 at 10.30 am,** failing which the matter would be sssdecided according to law.

**M/s. ASAD HUSSAIN ADVOCATE AND ASSOCIATES**
**Office:** 6-2-966/1, Flat No. 101 & 102, First Floor, Salma Arcade, Hill Colony, Khairtabad, Hyderabad. **E-mail:** asadhussainandassociates@outlook.com

**IN THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYD BENCH-I AT: HYDERABAD IN C.P No. 17/241/HDB/2025**

Ms. Sunita Joginpally ...Petitioners

Vs.

M/s. Jaybee Hotels and Theatres Pvt Ltd & Others ...Respondents

To,

**1. Mr. Dr. B. V. Rammohan Rao,** H/o. Ms. Joginpally Deepika, A/a 59 years, R/o. 6-3-248/3, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana – 500034. ...Respondent No.5

**2. Mrs. Joginpally Gayatri,** W/o. Mr. Joginpally Vamshider Rao, A/a 43 years, R/o. 6-3-248/3, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana – 500034. ...Respondent No. 7

**3. CA K. Venkateshwara Rao,** Chartered Accountant, K. Venkateshwara Rao & Associates, D.No. 3-5-907/2, flat No.402, Mahavir Lok, Himayathnagar Main Road, Hyderabad, Telangana. 500029. ...Respondent No. 9

**4. Narsimha Rao & Associates,** Chartered Accountants, Represented by its Partner, J. Narasimha Rao, AKSHARA, 6-3-609/89, Anandnagar, Khairatabad, Hyderabad, Telangana – 500004. ...Respondent No. 10

**5. Sri Rakas Arjun kumar,** S/o. R. Laxmi Narasimha, A/a. 49 Years, Occ: Accountant in J.B Groups, R/o. H. No. 1-1-2-A/5/46, Budwel, Rajender Nagar, Ranga Reddy, Telangana – 500030. ...Respondent No. 12

**6. Sri. Digvijya Singh,** S/o. Datar Singh, A/a. 48 Years, Occ: Digital Signature Services, R/o. H. No. 48-374, Ganesh Nagar, Quthbullapur, Hyderabad, Telangana – 500055. ...Respondent No. 15

**7. Registrar of Companies,** Hyderabad, 2 nd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana -500 068. ...Respondent No. 21

**8. Regional Director,** South East Region, Ministry of Corporate Affairs, 3rd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram village Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana -500 068. ...Respondent No. 22

**9. Central Bank of India,** Represented by its Authorised Signatory/Manager, Bank Street, Hyderabad, Telangana – 500001. ...Respondent No. 23

**10. Indian Bank,** Represented by its Authorised Signatory/Manager, Barkatpura Branch, Hyderabad, Telangana – 500027. ...Respondent No. 24

**11. M/s. Indira Cinemas,** Represented by its Partner Mr. Dilip Kumar Tandon, Having its Office at 106, Happy Trade Centre, S.D Road, Secunderabad, Telangana – 500003 ...Respondent No. 26

**NOTICE**

All and above concerned persons/ organizations/entities are hereby informed that my client, Ms. Sunita Joginpally, R/o. Valley View Lane, Banjara Hills, Road No.12, Hyderabad, being Shareholder of M/s. Jaybee Hotels and Theatres Pvt Ltd & Others, have filed Company Petition before the Hon'ble NCLT, Hyderabad, Bench-I, Vide C.P No. 17/241/ HDB/2025, for Oppression and Mis-Management and violation of Companies Act. In the above Company Petition, the above addressees have been arraigned as Respective Respondents as stated above. The Hon'ble Tribunal has directed service of notice through Paper Publication on Dt. 11.09.2025 and has posted the said matter to **Dt. 30.10.2025.** The above Respondents are hereby given Notice to appear before the above-mentioned Hon'ble Tribunal on **Dt. 30.10.2025 at 10.30 am,** failing which the matter would be decided according to law.

**M/s. ASAD HUSSAIN ADVOCATE AND ASSOCIATES**
**Office:** 6-2-966/1, Flat No. 101 & 102, First Floor, Salma Arcade, Hill Colony, Khairtabad, Hyderabad. **E-mail:** asadhussainandassociates@outlook.com

# కల్లుగీత వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలి

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్స వాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళా కారులు 50 మంది పాల్గొని కల్లుగీత వృత్తిలో పడుతున్న ఇబ్బందులు, తాటి ఈత చెట్ల ఔన్న త్యాన్ని తెలియజేస్తూ పాటలు, కవితలు వినిపిం చారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్య క్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లా డుతూ సమాజంలో రోజురోజుకు అనేకమార్పులు జరుగుతున్నాయని కల్లుగీత వృత్తిలోనూ ఆధు నీకరణ తీసుకు రావాలని అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీ యం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈతచెట్లద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివా రణకు సేఫ్టీకిట్టులాంటి కొన్ని సమస్యలు సాధించు కున్నామన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను పరిష్కార మార్గాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్‌గౌడ్ వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న రీతివితిసంస్థకు అభినం దనలు తెలియజేసి వారి ప్రతినిధి నాతి గణేష్ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాల గోని బాలరాజ్‌గౌడ్, కన్వీనర్ ఐలి వెంకన గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్, వంగ సదానందంగౌడ్ ప్రముఖ కవులు, రచయితలు, గాయకులు కట్ట గాని రవీందర్, గోపగాని రవీందర్, మానుకోట ప్రసాద్, కోల జనార్ధన్, బుర్రసతీష్, తండ హరీష్ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి భీమగాని చంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, గొర్రెల మేకల పెంపక దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడత రవీందర్, వృత్తి సంఘాల నాయకులు గుమ్మడి రాజు, మల్లేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బగాని బిక్షం, బోయ పల్లి సుధాకర్ గౌడ్, ముదింటి యాదయ్య, లింగంగౌడ్, పట్నం నరసింహ, ప్రభాకర్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్, బి.రాంబాబు సంఘం సీనియర్ నాయ కులు, కవులు, రచయితలు, కళాకారులు, పాల్గొని అభినందనలు తెలిపారు.







## బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించండి

**జూబ్లీహిల్స్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ(ఎల్వీపీఈఐ) కల్లం అంజిరెడ్డి క్యాంపస్ అత్యవసర విభాగ ఇంఛార్జి డాక్టర్ నవ్య చెరుకూరి సూచించారు. ఆమె మాట్లాడుతూ.. దీపావలి ఎంతో ప్రత్యేకమైనదని, ఈ కుటుంబ వేడుకను జాగ్రత్తగా జరుపుకుంటే ఆనందం రెట్టింపు అవుతుందని అన్నారు. కళ్లు ఎంతో అమూల్యమైనవని, కంటికి గాయాలైతే శుభ్రమైన నీటితో కళ్లు మృదువుగా కడగాలని, ఇందుకోసం సెలైన్ ద్రావణం ఉపయోగించాలని సూచించారు. శుభ్రమైన పొడి బట్ట లేదా ఐ షీల్డ్‌తోతో కన్నును కప్పాలన్నారు. కన్ను మూసి ఉంచాలని, కదలికలు చేయవద్దని, వెంటనే వైద్య సహాయం పొందాల న్నారు. ప్రమాద సమయంలో కంటిపై ఒత్తిడి చేయవద్దని, క్రీములు, ఆయిల్స్‌ను ఉపయోగించవద్దని, కంటిలో ఇరుక్కున్న వస్తువులను తీసే ప్రయత్నం చేయవద్దని, చిన్న గాయమైనా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, గాయపడిన వ్యక్తులు వాహనం నడపవద్దని, నొప్పి, రక్తస్రావం జరిగితే నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. బాణసంచా కాల్చే సమయంలో పెద్దల సంరక్షణ ఎంతో ముఖ్యమని, ఖాళీ ప్రదేశంలో బాణసంచా కాల్చాలని, రెండు బకెట్ల నీరు సమీపంలో ఉంచుకోవాలని, సేఫ్టీ గాగుల్స్ ధరించాలన్నారు. చేతితో పట్టుకొని బాణసంచా కాల్చవద్దని, సీసాలలో, టిన్‌లలో పెట్టి బాణసంచా కాల్చవద్దన్నారు. అత్యవసర సమయంలో తమ ఆసుపత్రికి చెందిన 73311 29653లో సంప్రదించాలని సూచించారు.




# రియల్ వ్యాపారి, బిజెపి నేత అదృశ్యం

**జూబ్లీహిల్స్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లో బీజేపీ నేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు అదృశ్యమయ్యారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ లోని న్యూ హాఫీజ్‌పేటలో నివసించే బిడెక్కైన్ హనుమంతు(52) ఈ నెల 10న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. అలా వెళ్లిన ఆయన ఆచూకీ కుటుంబ సభ్యులకు లభించలేదు. దీంతో అతని కుమారుడు దత్తు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తొలుత తండ్రి శోభను వివాహం చేసుకున్నారని, అనంతరం సంగమ్మను వివాహం చేసుకున్నాడన్నారు. ఇద్దరితో అతని కుటుంబం సంతోషంగానే ఉంది. ఇదిలా ఉండగా 2016లో అనిత అనే మహిళతో సంబంధం పెట్టుకోవడంతో ఇంట్లో గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 10న దత్తుకు తండ్రి జూబ్లీహిల్స్‌లో నివసించే సంగమ్మ నివాసంలో కనిపించాడు. అనంతరం అతని సెల్ ఫోన్ అందుబాటులో లేకుండా పోయింది. అతని జాడ కనిపించలేదు. దీంతో దత్తు జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.












జూబ్లీహిల్స్ ప్రజాఏక్తాపార్టీ అభ్యర్థికి బి-ఫామ్‌ను అందచేస్తున్న దృశ్యం

## ప్రజాఏక్తా పార్టీ అభ్యర్థిగా జాన్‌జోతాద వినయత

**అఫ్జల్‌గంజ్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గానికి చెందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థి జాన్‌జోతాద వినయతను బరిలో దింపినట్లు ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఆదివారం గౌలిగూడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమెకు పార్టీ బి-ఫామ్‌ను అందచేశారు. ఈకార్యక్రమంలో అంబికా యాదవ్, నవనీత డోగార్, ముఖేష్‌దాలియా, రోహిత్‌కుమార్ ఎల్లోరా తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే భగవత్ సాక్షాత్కారం

### తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు రమణాచారి



రమణాచారి దంపతులను సన్మాస్తున్న ఓలేటి, గౌరీశంకర్ తదితరులు

**నాంపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త :** భక్తితో భగవంతుడి నామస్మరణ చేస్తేనే భగవత్ సాక్షాత్కారం, అనుగ్రహం లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. సాహితీ జిగీష సంస్థ తృతీయ వార్షికోత్సవ శుభవేళ డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన రెడ్ హిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్యాత్మిక ప్రసంగం చేసి ఆహుతులను భక్తిమార్గంలో పయ నింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య ఫణీంద్ర, రఘుశ్రీ, డా. పి.విజయలక్ష్మి పాల్గొని డా. కె.వి.రమణాచారి, పుష్పలత దంపతులను, సిహెచ్.శివచంద్ర, శ్రీదేవి; పి.సాయిరెడ్డి (గోవిందదాసు), సురేఖలను ఘనంగా సత్కరించారు. సభకుముందు గురువు అనే అంశంపై డా. పి.వి.ఉమాశశి అధ్యక్షతన 10మంది కవయిత్రులతో జరిగిన కవయిత్రీ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుని ఆలోచింపజేసింది. చివరిగా రఘుశ్రీ వందన సమర్పణతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## దైవానుగ్రహంతోనే కళాకారులుగా రాణిస్తారు

### ఎస్‌బిఐ మాజీ సిజిఎం సురేష్‌కుమార్




చిన్నారి కళాకారులను జ్ఞాపికలతో సన్మానిస్తున్న దృశ్యం

**నాంపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త :** దైవానుగ్రహం ఉంటేనే కళాకారు లుగా రాణించగలుగుతారని భారతీయ స్టేట్ బ్యాంక్ సిజిఎం డి.సురేష కుమార్ అన్నారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యా లయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో నిర్వహించిన సినీసంగీత విభావరికి విచ్చేసిన ఆహుతులను తన్మయుల్ని చేసింది. వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ, శిరోమణి డా. వంశీరామరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డి.సురేష్‌కుమార్, విశిష్ట అతిథులు డా. జె.చెన్నయ్య, శేషబ్రహ్మం, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజ ప్రసాద్, శ్రీమన్నారాయణతో కలిసి పాడుతాతీయగా బృందంలోని గాయనీ గాయకులు పలువురిని జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పాడుతా తీయగా కార్యక్రమంలో ఎంతోమందిని గాయకులుగా తీర్చిదిద్దే గొప్ప వేదిక గా నిలిచిందని సురేష్‌కుమార్ అన్నారు. విద్యతోపాటు పిల్లల మనోభావా లను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు డా. చెన్నయ్య సూచిం చారు. ఈ సందర్భంగా గాయకులు సుస్వరమాధుర్యంతో పలు సినీ, భక్తి గీతాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## ఐ లవ్ గీత వెబ్‌సిరీస్ అద్వితీయం : స్వామి ప్రణవానందదాస్



ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న ప్రణవానంద దాస్, మోహన్‌దాస్ స్వామిల

**రవీంద్రభారతి, అక్టోబరు 19 ప్రభాతవార్త :** శ్రీకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై బొమ్మిరెడ్డిపల్లి లక్ష్మినారాయణ సమర్పించిన ఐ లవ్ గీత వెబ్‌సిరీస్ నేటి యువతరానికి మంచి సందేశమిచ్చేలా ఆద్వితీయంగా నిర్మించారని చిత్ర బృందాన్ని ముఖ్యఅతిథులుగా విచ్చేసిన స్వామి ప్రణవానందదాస్, స్వామి బ్రజ్‌మోహన్‌దాస్ అభినందించారు. ఈమేరకు వారు ఐ లవ్ గీత వెబ్ సీరిస్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ఎస్ఆర్‌కె.మూర్తి, జానకీరాణి, బి.డి. ఎల్.సత్యనారాయణలు ఎగ్జిక్యూటివ్ నిర్మాతల ఈ వెబ్‌సిరీస్‌లో రవళి, మనీష్‌రెడ్డి ప్రధాన జంటగా నటించగా తెనాలి శీషుకుమార్, రేణుక తదిత రులు ఇతర పాత్రల్లో నటించారు. విజయకుమార్ కెమెరా, హారిక ఎడిటింగ్, డా. శ్రీకాంత్ సంగీతం సమకూర్చగా ప్రముఖ రచయిత బ్నిం సంభాషణలు వ్రాశారు. కె.ఆర్.ఫణిరాజ్ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమాన్ని హాజరైన అశేషప్రజానీకం చిత్రబృందాన్ని ప్రశంసించారు.

## దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా జెఎన్ రావు

**సైఫాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అధ్యర్థిగా జె.ఎన్.రావు పోటిచేస్తున్నారని ఆ పార్టీ అధి ష్టానం వర్గం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యవర్గం సమా వేశమై అభ్యర్థి పేరును ప్రకటించి, ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ బిఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వడ్ల మూరి మాట్లాడుతూ మూడు ప్రధాన దోపిడి పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ల్యాండ్, లిక్కర్, రియల్ ఏస్టేట్ మాఫియాతో సామాన్య పౌర సమాజానికి అన్యాయం జరుగుతుందని, ఈ ఆధిపత్య మాఫియా వర్గాన్ని అడ్డుకోవడం దళిత బహు జన పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న జె.ఎన్.రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెఎన్‌రావుకు జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి మద్దతు ఇచ్చిందన్నారు.



దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా జెఎన్ రావుకు బి ఫామ్ అందజేస్తున్న ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో ఫోరం అభ్యర్థి ఇందర్‌కుమార్

**సైఫాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున బందేల ఇందర్‌కుమార్ పోటీ చేస్తున్నా రని ఫోరం నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించినందువల్లనే తాము పోటీకి అభ్యర్థిని నిలబెట్టవలసి వచ్చిందని ఫోరం నాయకులు చెప్పారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం ప్రతినిధులు స్వామి, దయానంద్, జగన్‌యాదవ్, యాదిరెడ్డి, జానికిరెడ్డి, నరేందర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ తమ ఫోరం అభ్యర్థి ఈ నెల 21వ తేదీ నామి నేషన్‌లు దఖాలు చేయనున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులు పోరా టాలు, త్యాగాల ద్వారా తెలంగాణను సాధించారని, పాలకులు ఉద్యమకారు లను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. రాజకీయ పార్టీలకు తగిన బుద్ది రావాలనే ఉద్దేశంతోనే తమ ఫోరం అభ్యర్థిని ఎన్నికల బరిలోకి దించా మన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాటు ఉద్యమకారులను పట్టించుకో లేదని, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో డిక్లరేషన్ చేసి రెండేళ్ళు గడిచినా పట్టించుకోలేదని వారు ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులంతా ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థికి ప్రచారం చేస్తారన్నారు.















